# ఆరోపణలు చేస్తే వ్యక్తిగత విమర్శలా!

## మండిపడ్డ బిజెపి పక్షనేత మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,మే: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 19 ప్రశ్నలతో లేఖ రాస్తే.. ఒక్క ప్రశ్నకు మాత్రమే ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారని భాజపా శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై ఉత్తమ్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'పైరవీ చేసి భాజపా ఎల్పీ పదవి తెచ్చుకున్నానని చేసిన వ్యాఖ్యలు సరికాదు. ఇది కాంగ్రెస్ కాదు. అందరి సమన్వయంతో మిగతా 2లో..





# రాష్ట్రంలో తొలిసారిగా పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్లు

హైదరాబాద్,మే27: దేశంలోని ఈ ప్రాంతాల్లో తొలిసారిగా ట్రాన్స్‌జెండర్లు నిర్వహిస్తున్న ఇంధన బంక్ త్వరలో జిల్లాలో ప్రారంభం కానుంది. రాజన్న-సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇంధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం 2019లో భాగంగా, గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు లింగమార్పిడి చేయించుకున్న వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నాయి.

మిగతా 2లో..

# తెలంగాణపై తుఫాన్ ప్రభావం!!

హైదరాబాద్,మే27: తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకుఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది. రెమాల్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారి తీవ్ర తుఫాన్ గా మారింది.. నిన్న సాగర్ ఐలాండ్ వద్ద తుఫాన్ తీరం దాటింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నల్గొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు నేడు వర్ష కురిసే అవకాశం ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు.. ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉంటే.. ఆదివారం తెలంగాణలో రెమాల్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురుగాలులకు రాష్ట్రంలో 14 మంది మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మృతి చెందగా.. శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్ లో గోడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.



ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం
పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

## కప్పం చెల్లింపులకే రేవంత్ ఢిల్లీ యాత్రలు

### బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ ఆరోపణ

**హైదరాబాద్,మే27:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక విమానంలో వారానికోసారి దిల్లీ వెళ్తున్నారని.. కప్పాన్ని తరలించేందుకే విమానాన్ని వినియోగిస్తున్నారని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. సీఎం విమానం దిల్లీకి వెళ్లే ముందు ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.



నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో సంపద తగ్గి మంత్రుల ఆస్తులు పెరుగుతున్నాయని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు, సేకరణలో నాడు భారాస దోచుకుంటే.. నేడు అదే పంథాలో కాంగ్రెస్ నేతలు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో వివిధ మంత్రిత్వ శాఖలపై వస్తున్న ఆరోపణలపై సీఎం రేవంత్ స్పందించాలని కోరారు. మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# పోలింగ్ ప్రశాంతం..

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం 12 గంటల వరకు వరంగల్ లో 30 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ జిల్లాలో 28.38 శాతం, హనుమకొండ జిల్లాలో 32.90 శాతం, వరంగల్ జిల్లాలో 31.05 శాతం, మహబూబాబాద్ జిల్లాలో-28.49 శాతం, భూపాలపల్లి జిల్లాలో 27.69 శాతం పోలింగ్ నమోదు కాగా.. ములుగు జిల్లాలో 31.99 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భార్యతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం భువనగిరి జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ తో కలిసి సందర్శించారు. అటు హనుమకొండలోని పింగిలి జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓటేశారు. ఇటు నకిరేకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సతీ సమేతంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండ జిల్లా హాలియాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. మరోవైపు.. సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి సైతం ఓటేశారు. హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతోంది. మొత్తం 600 పోలింగ్ బూత్ ల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా.. అత్యధికంగా పురుష ఓటర్లే ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో లక్షా 23వేల 985 మంది, నల్గొండ ఉమ్మడి జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఖఖమ్మం నగరంలో 57 పోలింగ్ కేంద్రాలున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కోసం 129 బ్యాలెట్ బాక్సులను అధికారులు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పక్రియ నిర్వహిస్తున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు తరలింపునకు అధికారులు ఏర్పాట్లు చేసారు. 12 జిల్లాల్లో ఈ పోలింగ్ కొనసాగుతోంది. బ్యాలెట్ ద్వారా పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం ఓటర్లు 4,63,839, 605 కాగా.. పోలింగ్ కేంద్రాలు, 807 బ్యాలెట్ బాక్సులున్నాయి. పురుష ఓటర్లు...2 లక్షల 88 వేల 189 మంది, మహిళలు లక్ష 75 వేల 645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు.

'ఖమ్మం ? నల్లగొండ ? వరంగల్' పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు. ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.

## దేశం ఈ స్థాయిలో ఉందంటే దానికి కారణం నెహ్రూ

### వ్యవసాయంలో, పారిశ్రామికంగా దేశం ఎంతో అభివృద్ధి

### జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశాభావం

హైదరాబాద్,మే27: జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. దేశ తొలిప్రదాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం



జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం ఈ స్థాయిలో ఉందంటే దానికి కారణం నెహ్రూ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో వ్యవసాయానికి,పారిశ్రామికంగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కొన్ని దృష్ట శక్తులు దేశానికి ఆయన చేసిన సేవలు , త్యాగాన్ని తగ్గించేందు కుట్ర చేస్తున్నారని తెలిపారు. కాశ్మీర్ అంశం అప్పుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేర్చిన అంశమే ఉన్నప్పుడు ఆర్టికల్ 370డి అన్నారు. స్వాతంత్రం ఎప్పుడు వచ్చింది కాంగ్రెస్ ఆద్వర్యంలో కాదా? అని ప్రశ్నించారు. జాతీయ జెండా ఎగరవేసింది కాంగ్రెస్ పార్టీ నే అన్నారు. కాంగ్రెస్ నేతలను విమర్శించడం సరికాదన్నారు.దేశంలో మతసామరస్యం కాపాడాల్సిన ప్రధాని నే.. మత విద్వేషం పెంచుతున్నారని మండిపడ్డారు. ఆర్థిక వెనుకబాటు తనం కారణం తో రిజర్వేషన్లు ఇస్తున్న మోడీ.. ఆ కోటా లో మైనార్టీలు కూడా బెనిఫిట్ పొందుతున్నారని తెలిపారు. తెలంగాణకి వచ్చి మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తా అంటాడన్నారు. పదేళ్ళలో హిందు సమాజం కి బీజేపీ ఏదైనా లబ్ది చేకూర్చారా..? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలో 75 శాతం హిందు సమాజం.. ఈబీడబ్లూసీ రిజర్వేషన్లు లో లబ్ది చేకూర్చకుండా చేసింది మోడీ కదా..? అని మండిపడ్డారు. తెలంగాణలో 4 శాతం మైనార్టీ రిజర్వేషన్లు తొలగిస్తే ఈబీడబ్లూసీ రిజెర్వేషన్ లో లబ్ది పొందరా..? అని ప్రశ్నించారు. ముస్లిం రిజెర్వేషన్ ఇస్తున్నది మోడీ అన్నారు. ఆర్థిక వెనుకబాటు ఆధారంగా రిజెర్వేషన్ ఇచ్చింది మేము అన్నారు. దళితులు బీసీ,ఎస్టీల హక్కులు బీజేపీ కాల రాస్తోందన్నారు. మత విద్వేషాలు పెంచి బీజేపీ లబ్దిపొందాలని చూస్తున్నారన్నారు. కానీ హిందువులకు మేలుచేసింది ఏం లేదన్నారు.

## బెంగుళూరు డ్రగ్స్ కేస్‌లో మరో ట్విస్ట్

### జ్వరంతో విచారణకు రావడం లేదన్న నటి హేమ

హైదరాబాద్,మే27: బెంగుళూరు డ్రగ్స్ కేస్‌లో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల విచారణకు నటి హేమ డుమ్మా కొట్టారు. విచారణ కు హాజరయ్యేందుకు సమయం కావాలని హేమ కోరినట్టుగా తెలుస్తోంది. తాను వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నానని బెంగుళూరు సీసీబీకి హేమ లేఖ రాసింది. హేమ లేఖను సీసీబీ పరిగణలోకి తీసుకుంది. హేమకు మరో నోటీస్ ఇచ్చేందుకు బెంగుళూరు పోలీసులు సిద్ధమయ్యారు.బెంగుళూరు రేవ్ పార్టీ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఈ రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 8 మందికి సీసీబీ నోటీసులు జారీ చేసింది. వారంతా బెంగళూరు సీసీబీ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నోటీసులు అందుకున్న వారిలో నటి



హేమ కూడా ఉంది. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. వీరిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అయితే హేమ మాత్రం తాను రేవ్ పార్టీలో లేనంటూ బుకాయించింది. హైదరాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో ఉన్నానంటూ వీడియో రిలీజ్ చేసింది. కట్ చేస్తే బెంగుళూరు పోలీసులు హేమ ఫోటోను రిలీజ్ చేశారు. అంతే సీన్ మాత్రం రివర్స్. హేమ ఈ పార్టీకి తన పేరుతో కాకుండా కృష్ణవేణి అనే పేరుతో హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది.

## రాష్ట్రంలో తొలిసారిగా పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్లు

మొదటిపేజీ తరువాయి..

గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవకాశం కల్పించేందుకు, వివిధ స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి ఇప్పటికే కొంతమంది ట్రాన్స్‌జెండర్లకు వంద శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయబడ్డాయి. వారిలో కొందరు ఫోటో స్టూడియోలు , ఇతర యూనిట్లను స్థాపించగా, మరికొందరు టాక్సీ వాహనాలను కొనుగోలు చేశారు. సంప్రదాయ ఉపాధి యూనిట్ల నుంచి ఒక అడుగు ముందుకు వేసి ట్రాన్స్‌జెండర్లతో ఇంధన బంక్‌ను నిర్వహించాలనే ఆలోచనతో జిల్లా యంత్రాంగం ఈ ఏడాది జనవరిలో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫిబ్రవరిలో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఈ ప్రాజెక్టుపై చర్చించడమే కాకుండా ఇంధన కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం సిరిసిల్ల పట్టణ శివారులోని వీవింగ్ పార్కు సమీపంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న రెండో బైపాస్ రోడ్డులో 10 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (%×ూజూ%) ఇప్పటికే ఒక ఇంధన బంక్‌ను మంజూరు చేసింది, ఇది రూ.3 కోట్లతో స్థాపించబడుతుంది. ఇంధన కేంద్రం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇంధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న జిల్లా యంత్రాంగం ట్రాన్స్‌జెండర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించనుంది. 15 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యక్షంగా, మరో 10 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అధికారులు తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూజారి గౌతమి ఇటీవల ట్రాన్స్‌జెండర్ల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి పి.లక్ష్మీరాజ్యం తెలంగాణ టుడేతో మాట్లాడుతూ .. ట్రాన్స్‌జెండర్లకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఇంధన కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. పెద్ద ప్రాజెక్ట్ కావడంతో దాన్ని మెయింటెయిన్ చేయగలమా అనే సందిగ్ధంలో పడ్డారు ట్రాన్స్ జెండర్లు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పరిపాలన యంత్రాంగం కొద్దిరోజుల్లోనే శిక్షణ ఇవ్వనుంది. ఈ ప్రయోజనం కోసం, %ఔజు-ఎబఎ% తో ఒప్పందం కుదుర్చుకుంది . ట్రాన్స్‌జెండర్లు ముందుకు రాకుంటే, ఫిజికల్ వికలాంగులకు ఇంధన స్టేషన్‌ను అప్పగిస్తామని చెప్పారు. ట్రాన్సజెండర్ మహిళ బి మధుష మాట్లాడుతూ ఇంధన కేంద్రం ద్వారా తమకు శాశ్వత ఉపాధి లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. మరో ట్రాన్స్‌జెండర్ మహిళ పి సుప్రియ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని గడపడానికి ఇదొక గొప్ప అవకాశం.



## ఆరోపణలు చేస్తే వ్యక్తిగత విమర్శలా!

మొదటిపేజీ తరువాయి..

నాకు భాజపాఎల్పీ నేతగా అవకాశం కల్పించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. మీరు పీసీసీ పదవి ఎలా తెచ్చుకున్నారో నాకు తెలియదా..? మీలా దిగజారి ఆరోపణలు చేయలేను. మా అధ్యక్షుడి అనుమతితోనే సీఎంను కలవడానికి వెళ్లాను. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు స్పందించని ఉత్తమ్.. యూ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు మాత్రం స్పందించారంటే అవినీతి ఎంత జరిగిందో అర్థం అవుతోంది. పౌరసరఫరాల శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలి' అని ఆయన డిమాండ్ చేశారు.



# రైతులు సరియైన విత్తనాలు ఎంచుకోవాలి

– విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరి తీసుకోవాలి

– నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు – సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న





**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మే 27 (ప్రజాజ్యోతి ):–** రైతులకు విత్తన కొనుగోలు విషయంలో సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న రైతులకు వివరించారు. తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో రైతు సభలో ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్స్ వద్ద మాత్రమే సరియైన విత్తనాలు కొనాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫర్టిలైజర్ డీలర్ షాప్ వద్ద ఫర్టిలైజర్ రికార్డ్స్, విత్తనాల రికార్డు, బిల్ బుక్స్, ఇన్వైసీ బిల్లులు తనిఖీ చేశారు. లూజు విత్తనాలు కానీ, సర్టిఫైడ్ లేని విత్తనాలు, నకిలీ విత్తనాలు రైతులకు కమిటీ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ,వ్యవసాయ విస్తరణ అధికారి లిఖిత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు ఎరువులు పంపిణీ..!

– పిఎసిఎస్ చైర్మన్ తోట రాజగోపాల్




**నందిగామ, మే 27 (ప్రజాజ్యోతి):** నందిగామ కొత్తూర్ మండలాల పరిధిలోని పిఎసిఎస్ లలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పిఎస్ ఎస్ చైర్మన్ తోట రాజగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నందిగామ కొత్తూరు మండల పరిధిలోని నందిగామ చేగూర్ మేక కూడా గ్రామీణ పిఎసిఎస్ లో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వ్యవసాయం కోసం సాగు చేసుకునే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద బస్తాకు డిఏపి రూపాయలు 13 వందల యాభై చొప్పున అందజేస్తుందని ఆయన తెలిపారు. యూరియా ఒక బస్తాకు 256 రూపాయలకు అందజేస్తుందని అన్నారు రైతులు పిఎసిఎస్ ద్వారా ఎరువులను కొనుగోలు చేసుకోవాలని ఆయన కోరారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి
# చర్యలు తీసుకుంటా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మౌలాలి, మే 27,(ప్రజాజ్యోతి):** కాకతీయ నగర్ లో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలనీ వాసులకు తెలిపారు. సోమవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని తన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధా నంగా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశా రు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..మీ కాల నీలో డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించ నున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జేఏసీ నాయ కుడు వెంకన్న, కాకతీయ నగర్ వాసులు బాబు రా వు, తిప్పారెడ్డి,రాజేష్, సాయిప్రసాద్,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పయనీర్ పవక్త రైతు అవగాహన సదస్సు



**నందిగామ, మే 27(ప్రజాజ్యోతి):** కొందుర్గు మండల కేంద్రంలో పయనీర్ కంపెనీ వారు పవక్త రైతుల అవగహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కంపెనీ టెర్రిటరీ సేల్స్ మేనేజర్ , కళ్యాణ్ గారు మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి, విత్తనాలు కొన్న షాప్ లో ఒరిజనల్ రసీదు తీసుకోవాలి, పయనీర్ కంపెనీ %ూ%3302 అనే మొక్కజొన్న రకం వర్షాకాలానికి అనుకూలమైన విత్తనం, ఈ %ూ%3302 మొక్కజొన్న పంట యొక్క ముఖ్య లక్షణాలు, ప్రతికూల పరిస్తితులల్లో కూడా అధిక దిగుబడి వస్తుంది, మరియు అధిక ఒలిపిడి శాతం రావడం వలన అధిక గింజలు అధిక దిగుబడి వస్తుంది, తక్కువ కాలంలో పంట చేతికొస్తుంది, బలమైన వేరు వ్యవస్థ ఉండి, గాలి వానలకు పడిపోకుండా ఉ ంటుంది. ఈ సమావేశానికి 30 గ్రామాల రైతులు పాల్గొన్నారు, కంపెనీ సేల్స్ ఆఫీసర్లు , భీంరెడ్డి, శివలింగం, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కేరాఫ్ దేవుని ఎర్రవల్లి గేట్

– ప్రమాదాలు జరగకుండా అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

– దేవుని ఎర్రవల్లి గ్రామస్తులు



**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గేటు ప్రమాదాలకు నిలయంగా మారిందని దేవుని ఎర్రవల్లి గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోకి ప్రధాన రహదారి గుండా వెళ్లాలంటే ప్రజలు ఉలిక్కి పడుతున్నారు వెళ్లాలంటే ప్రజలు ఉ లిక్కి వెళ్లాలంటే ప్రజలు ఉలిక్కి పడుతున్నారు.వాహనదారులు గ్రామంలోకి వెళ్లాలన్న గ్రామం నుంచి బయటకు ఈ మార్గం గుండా రావాలన్నా ప్రజలు భయాందోళన గురవుతున్నారు. దేవుని ఎర్రవల్లి గ్రామం నుంచి బయటకు వెళ్లడానికి వాహనదారులు షాద్నగర్ కంది రహదారిలో రోడ్డు క్రాస్ చేసే సమయంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు అన్నారు. సోమవారం ఉదయం 9 నుంచి 10 గంటల సమయంలో దేవుని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన కరికే మల్లేష్ ఆల్టో కారు ను అదే గ్రామానికి చెందిన అశోక్ తీసుకొని గ్రామంలోకి వచ్చే క్రమంలో చేవెళ్ల నుంచి పర్వేద వెళ్తున్న హోండా కారు గేటు వద్దకు రాగానే ఊరిలోకి వెళ్తున్న ఆటో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు కార్ల ముందు భాగాలు నుజునుజ్ అయ్యాయి. కానీ కారులో ఉన్న వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న గ్రామ–స్తులు సంఘటన స్థలానికి చేరుకొని చిన్న చిన్న గాయాలు అయినా అశోక్ ను ఆస్పత్రికి తరలించారు. వారంలో నాలుగు ఐదు సార్లు ఇక్కడ ఎప్పుడూ ఇలాంటి ప్రమాదాలే నిత్యకృత్యం అవుతున్నాయన్నారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# నాటక రంగమే నయనానందం

– ఎన్ని మాధ్యమాలు వచ్చినా అంతరించని కళ ఇది

– బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

– చౌదరిగుడాలో వీధి నాటకాల ప్రదర్శనకు పివిఆర్ శ్రీకారం

– లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక సందడి



**షాద్‌నగర్, మే 27(ప్రజాజ్యోతి):** సినీమాధ్యమాలు లేని కాలంలో శ్రీకారం చుట్టుకొని.. టెలివిజన్ల కాలాన్ని దాటుకొని.. ప్రస్తుత సామాజిక మాధ్యమ సమయంలో కూడా పల్లె ప్రజలకు వినోదాల విందు చేస్తున్న వీధి నాటకాలకు గౌరవం ఎప్పుడూ ఉంటుందని.. ఆదరణ తగ్గదని బిజెపి నేత, పాలమూరు ట్రస్ట్ అధినేత, సామాజిక సేవకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. చౌదరిగుడా మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి ఉత్సవాల సందర్భంగా స్వామివారి ఆటలో భాగంగా వీధి నాటకాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాలలో సనాతన వైభవానికి ప్రతి కలయిన వీధి నాటకాలను, ఇతర కళలను అంతరించిపోకుండా కాపాడుతున్న కళాకారులను ఆయన అభినందించారు. అంతేకాకుండా కళాకారులకు రూ. 10,000 పారితోషికంగా ఇచ్చారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఇలాంటి ప్రదర్శనలు భక్తులకు కనువిందుగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్ని మాధ్యమాలు వచ్చినా నాటక రంగం ఎప్పుడు కళకళలాడుతూ ఉంటుందని అన్నారు. మన సంస్కృతి, కళలు, నాటకాలకు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఉ న్నంతకాలం ఆదరణ ఉ ంటుందని స్పష్టం చేశారు. మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో చౌదరిగుడా గ్రామం ఎప్పుడూ ముందు వరసలో ఉంటుందన్నారు. రాసిన కళలు అయిన జడ కొప్పు, చిరుతల భజన లాంటి ఎన్నో కలలకు ఈ ప్రాంతం పుట్టినిల్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు ఉంటుందని చెన్నకేశవ ఆట నాటక శిక్షకులు గునిపెంటయ్య వివరించారు. శ్రీ నీలకంఠ స్వామి భజన మండలి, చత్రపతి శివాజీ యువసేన, శివాజీ సాగర్, ఆర్య సమాజ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

**వేదికపై వేడుకగా..**

చెన్నకేశవ స్వామి ఉత్సవాలలో భాగంగా వేదికపై వేడుకగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ప్రారంభ వేడుకలలో భాగంగా చిన్నారి ఆవుల భవాని నృత్యం అలరించింది. ఒకటవ తేదీ వరకు రోజు రాత్రి నాటక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా దాతలు విరాళాలతో తమ సహకారాన్ని అందజేస్తున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి, చిన్నయ్య, గంగ బసవరాజు, తాడూరి రమేష్, శంకర స్వామి, మిట్ట రాజు, మిట్ట చిన్నయ్య, శంకరప్ప, కుమ్మరి నర్సింలు, బుచ్చయ్య, బాబయ్య, వెంకటయ్య, సాగర్, గంగా, రామకృష్ణ, అంజయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెస్ట్ దీన్ దయాల్ నగర్‌లో పొంచి ఉన్న ప్రమాదం

- ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు
- వంగి పోయి కూలటానికి సిద్ధంగా ఉన్న స్తంభాలను మార్చాలని స్థానికుల మొర



**మౌలాలి, మే 27, (ప్రజా జ్యోతి):**వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ దీన్ దయల్ నగర్ రోడ్ నెంబర్ వన్ లో రెండు విద్యుత్ స్తంభాలు వంగి పోయి ఎప్పుడు నేల రాలతాయో తెలి యని ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. వీటిని మార్చి, కొత్తవి ఏర్పాటు చేసి, పొంచి ఉన్న ప్రమాదం బారినుండి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నా వీరి గోడు పట్టించుకునే నాధుడే లేడు. ఈ మేరకు సోమ వారం స్థానికులు పుష్పల త రెడ్డి, లక్ష్మి, పద్మ,రాధి క, రాధ తదితరులు మాట్లాడుతూ..వెస్ట్ దీన్ దయాల్ నగర్ రోడ్డు నెంబర్ 1, దుర్గారెడ్డి, పుష్పలత రెడ్డి (సెల్ %చీశీ%.9963343278, ఇంటిని ( నెంబర్ 29-1392, జంగాల గల్లి, సిపిఐ పార్టీ కార్యాలయం) ఆనుకొని ఉన్న హైటెన్షన్ రెండు విద్యుత్ స్తంభాలు ఒరిగి పోయి ఉన్నాయని తెలి పారు. ఇక రానున్న వర్షా కాలం, ఈదురు గాలులకు కచ్చితంగా ఈ హైటెన్షన్ విద్యుత్ స్తంభం కూలు తుందని వారు భయాం దోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం, ఉరు ములు, మెరుపులు ఈదు రు గాలి వచ్చినప్పుడు, ముఖ్యంగా రాత్రి వేళలలో ఎటువంటి ప్రమాదం జరు గుతుందోనని తామంతా బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నామని భయాందోళన వ్యక్తం చేశా రు. ఇదే విషయమై గత నెల 10 వ తేదీన వినాయక నగర్, వెస్ట్ దీన్ దయాల్ నగర్ వాసులు సంయుక్తంగా కృపాకాంప్లె క్స్ వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ఆఫీస్ ఏఈని కలిసి సమ స్యను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎన్ని కల అనంతరం విద్యుత్ స్తంభాలు సమస్య పరి ష్కారమవుతుందని అక్క డ ఉన్న లైన్ మెన్ తమకు సమాధానం ఇచ్చారన్నా రు. కానీ నేటి వరకూ ఏఈ కానీ, వారి సిబ్బంది కానీ విద్యుత్ స్తంభాలను మార్చక పోవటమే కాకుం డా, గత 2,3 రోజులుగా మా కాలనీలో చెట్ల కొమ్మ లు తొలగించడానికి మాత్రం సిబ్బంది తిరుగు తున్నారని చెప్పారు. కనీ సం ప్రమాదకరంగా మారి న ఈ విద్యుత్ స్తంభాల వైపు వారు కన్నెత్తి చూడ టం లేదని సిబ్బంది నిర్ల క్ష్యం పై వారు ఆగ్రహం వ్య క్తం చేశారు. ఎవరిదైనా ప్రాణాలు పోతే తప్ప ఏఈ, వారి సిబ్బంది స్పం దించరా అని ప్రశ్నించారు. ఇకనైనా ప్రమాదకరంగా మారిన ఈ విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని కాలనీ వాసు లు ఏఈని వేడుకున్నారు.

# విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన

- దామర గిద్ద చనువల్లి గ్రామాల్లో

అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి తులసి






**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని దామరగిద్ద చన్వెల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన కొనుగోలుపై మండల వ్యవసాయ అధికారి తులసి సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని తులసి మాట్లాడుతూ.. రైతులు విత్తన కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దుకాణాలలో విత్తనాలు కొనాలన్నారు. విత్తనాల ప్యాకేట్స్ పై లేబుల్ ఉన్న విత్తనాలను తీసుకోవాలన్నారు. లూజుగా విక్రయించవద్దని సూచించారు. నాణ్యమైన విత్తనాలను తీసుకొని అధిక దిగుబడిని పొందాలని రైతులకు సూచించారు.

# భారీ ఈదురుగాలులకు దెబ్బతిన్నా ఇండ్లు

- వై ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా అర్థిక సహాయం చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ఘట్‌కేసర్ ప్రజాజ్యోతి మే 27:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ప్రతాప్ సింగారం గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులకు భువనగిరి సరిత ఇంటి పైకప్పు రేకులు మొత్తం ధ్వంసం అయిన్నాయి. విషయం తెలుసుకొని రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వచ్చి వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబానికి వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సరిత కుటుంబానికి (పదివేల), జోగు బిక్షపతి (ఐదువేల) రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వీళ్లు బయట ప్రాంతం నుంచి వచ్చి అప్పు చేసి ఇల్లు కట్టుకొని ఈ గ్రామంలో నివసిస్తున్నారని ఇప్పటివరకు ఏ అధికారులు, నాయకులు స్పందించలేదని నాయకులకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకొస్తారని ప్రశ్నించారు. కనీసం అధికారులు అన్న స్పందించి వారికి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా వీరికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

# ఇల్లు కూలి మరణించిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

- శేరిలింగంపల్లి కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,మే27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ హాఫిజ్ పేట్ లోగల సాయి నగర్ లో భారీ వర్షానికి ఓ ఇంటి మూడో అంతస్తులో గాలి వానకు రేకుల షెడ్డు ఎగిరిపోయి ఇటుకలు పడి మూడేళ్ల చిన్నారి సమద్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘటనస్థలానికి చేరుకుని అక్కడికి విచ్చేసినటువంటి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,మియాపూర్ కార్పొరేటట్ ఉప్పలపాటి శ్రీకాంత్, హాఫిజ్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వనికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన భీభత్సం చెట్లు విరిగి పడి ద్విచక్ర వాహనదారుల మృతి



**కీసర.మే.27(ప్రజా జ్యోతి)** గాలి దుమారంతో కూడిన వర్షాల కారణంగా రోడ్డుపక్కన చెట్లు విరిగిపడి రెండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మేడ్చల్ జిల్లా కీసర మండలంలో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షానికి తిమ్మాయిపల్లి గ్రామ సమీపంలోని కీసర నుండి షామీర్ పేట వైపు వెళ్లే రోడ్డు పక్కన చెట్లు విరిగి ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల పై పడటంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన ధనుంజయ ను వెంటనే ఇ సి ఐ ఎల్ లోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు..రాంరెడ్డి తలపై బలంగా చెట్టు పడటంతో అక్కడిక్కడే మృతి చెందగా ధనుంజయ ఛాతీ భాగంలో పడటంతో పరిస్థితి విషమించి మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు మృతులు యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన నాగి రెడ్డి రామ్ రెడ్డి (48),ధనుంజయ (45) లుగా గుర్తించారు. మృతుడు ధనుంజయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు కాగా గత కొంతకాలంగా బొమ్మల రామారం మండలం ధర్మారెడ్డి గూడెంలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. గాలి దుమారం,ఉరుములు మెరుపులతో కూడిన వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇలాంటి సమయంలో బయట ఎవరూ తిరగవద్దని అధికారులు కోరుతున్నారు.



## భారత తొలి ప్రధాని వర్ధంతిని మరిచిన కాంగ్రెస్ నాయకులు




**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాలను దేశంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కానీ చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ వర్ధంతి వేడుకలను నిర్వహించకపోవడం ఏంటని ప్రశ్నించారు. చేవెళ్ల అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అలాంటి చేవెళ్లలో నెహ్రూ వర్ధంతిని జరపకపోవడం ఏంటని కాంగ్రెస్ అభిమానులు ప్రజలు నాయకుల తిరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రజల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు అధినాయకుల జయంతులను వర్ధంతులను నిర్వహించిన నాయకులు అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ అధినాయకుల వర్ధంతిని నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు కార్యకర్తలు అభిమానులు కలత చెందుతున్నారు. దేశ మాజీ తొలి ప్రధాని నెహ్రు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం పట్ల చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు అంతగా బిజీగా ఉన్నారా అని పార్టీ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ చేవెళ్లలో నెహ్రూ వర్ధంతిని నిర్వహించకపోవడం బాధాకర విషయమని కాంగ్రెస్ వాదులు ఆవేదంలో అన్నారు.

## నేడు భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నేడు భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు దేశానికి ఎనలేని సేవలు చేసిన మహానుభావులలో నెహ్రూ వారి సేవలు చిరస్మరణీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ అలంపూర్ శాసనసభ్యులు సంపత్ కుమార్ మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మరియు తదితరులు పాల్గొన్నారు.

### గొర్రె కాపరి సమస్యపై సీతక్కకు వినతిపత్రం అందించిన

## డాక్టర్ కొమ్ము అశోక్, బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 27 (ప్రజాజ్యోతి):** గొర్రె కాపర్ల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పత్రం అందించిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,రాష్ట్ర ముఖ్య సలహాదారు బేరి రామచందర్ యాదవ్,సంఘం నాయకులు సోమవారం తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,గొర్రెల మేకల పెంపకం వత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారి బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో శిశు సంక్షేమ శాఖ మంత్రివ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి రెండో విడత గొర్రెల పంపిణీలో డీడీలు కట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న గొర్రె కాపరుల సమస్య పరిష్కారం కావడం లేదని వారి సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ పేద గొల్ల కురుమలు కొందరు పుస్తెలు తాకట్టు పెట్టి, మరికొందరు అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి గొర్రెలు మేకలు పంపిణీ చేస్తారనే ఆశతో ప్రభుత్వానికి డీడీలు కట్టారు. గత ప్రభుత్వం వారికి రెండవ విడత లో గొర్రెలు మేకలు పంపిణీ చేయకపోవడమే గాక వారు కట్టిన డీడీలు సైతం తిరిగి చెల్లించకుండా వారిని కష్టాల్లోకి నెట్టారు.ఇట్టి ఆశావాహులకు ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అని అన్నారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ పేద కురుమ గొల్లలకు తొందరగా గొర్రెలు ఇప్పించాలి లేదా డీడీలు తిరిగి ఇప్పించాలి అని కోరడం జరిగింది. బీసీ ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ డీడీలు కట్టిన యాదవులకు కురుమలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లి డీడీలు కట్టిన గొల్ల కురుమలకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం నాయకులు మంత్రి సీతక్క కి పుష్పగుచ్ఛం ఇస్తూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజు యాదవ్,మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ కాటవేణి మహేష్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్,బీసీ నాయకులు,గొల్ల కురుమల సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే దేవి రెడ్డి.సుదీర్ రెడ్డి అన్నారు బాధితుడు అరవింద్ కుమార్ కు 1,50,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీకు చెందిన అరవింద్ కుమార్ వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బాధితుని తల్లి ప్రసన్నరాణి,రాకేష్ ఠాగూర్ పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

### - మొక్కల పెంపకం తీరుపై ఆకస్మిక పరిశీలన



**యాచారం, మే 27 (ప్రజాజ్యోతి):** ఏపుగా పెరుగుతున్న మొక్కల పెంపకంపట్ల మరిన్ని జాగ్రత్తలు వహించాలని జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామపంచాయతీలో సోమవారం నర్సరీలో మొక్కల పెంపకం తీరును, సిబ్బంది పనితీరును పరిశీలించడంతోపాటు నర్సరీలో ఎన్ని మొక్కలను పెంచుతున్నారో మొత్తం మొక్కల నమోదును సీఈవో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ.. అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రస్తుత వేసవి నేపథ్యంలో మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని అన్నారు. లక్ష్యాన్ని అధిగమించేలా మరిన్ని ఎక్కువ మొక్కల పెంపకానికి సిద్ధం కావడంతో పాటు వానాకాలం ఆరంభం నాటికి మొక్కల్ని వీలైన అన్ని ప్రదేశాల్లో నాటేందుకై సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మొక్కల పెరుగుదల పట్ల ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందికి సూచించారు. సీఈఓ వెంట ఎంపీడీవో నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన వై వి సుబ్బారావు

### - నిజాంపేట విలేజ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన వై వి సుబ్బారావును నిజాంపేట విలేజ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బిఎస్ఎన్ఎల్ సీనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొంది సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో అటువైపు అడుగులు వేస్తూ ఎంతోమందికి సేవ చేస్తూ వై వి సుబ్బారావు ముందుకు సాగారు. దీనిలో భాగంగా వారు చేసిన సామాజిక సేవగాను డాక్టరేట్ రావడం పట్ల నిజాంపేట్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన అభినందన సభలో వైబి సుబ్బారావును అసోసియేషన్ సభ్యులు వేదమూర్తి, వెంకటసుబ్బయ్య, నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందికి సేవలందిస్తున్న వైవి సుబ్బారావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇలానే మరిన్ని సామాజిక సేవలు కొనసాగించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు కుటుంబ సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# హాస్టళ్ల నిర్వాహకులతో డెంగ్యూ నివారణపై అవగాహన సదస్సు

## – సర్కిల్ మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్



**కూకట్ పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** నగరంలోని ఖైరతాబాద్ సర్కిల్ అమీర్ పేట 17 డివిజన్ పరిధిలోని హాస్టళ్ల నిరవహాలతో కమిషనర్ జీహెచ్ఎంసీ అధికారుల సూచన మేరకు రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా డెంగ్యూ వ్యాధి నివారణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్. ప్రవీణ మెడికల్ ఆఫీసర్ మరియు సీనియర్ ఎటిమాలజీ అధికారులు రజనీ, అసిస్టెంట్ భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. రానున్న వర్ష కాలంలో డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హాస్టళ్ల నిర్వహణకు ఓనర్ లకూ, కాలని ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏఎస్, నరేందర్, ప్రభాకర్, కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన జనంపల్లి

# మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**కూకట్‌పల్లి, మే 27 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి సోదరుడు జె మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో ఉన్నందున వివేకానంద నగర్ కాలనీలో మన హాస్పిటల్ లో ఆరోగ్య చికిత్సలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వారి కుటుంబ సభ్యులైన పురంధ రెడ్డితో మరియు మధుసూదన్ రెడ్డి కుమారులు జె. శ్రీనివాస్ రెడ్డి, జే. భాస్కర్ రెడ్డిని కలిసి వారిని ధైర్యంగా ఉండాలని, మీ నాన్న త్వరలోనే ఆరోగ్యంగా కోలుకుంటాడని ఓదార్చి జె పురందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డికి ధైర్యం చెప్పుతూ డాక్టర్లతో మాట్లాడి త్వరలోనే మీ అన్నగారు ఆరోగ్యంతో కోకుంటారని ధైర్యం ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, జి భాస్కర రావు, కమిటీ సభ్యులు ఆర్. కార్తీక్ రావు సూర్యనారాయణ, శ్రీధర్, ప్రసాద్, తాండవ కృష్ణ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పరామర్శించారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**చేవెళ్ల మే 27(ప్రజా జ్యోతి):** సంపులో నీళ్లు తీస్తున్న క్రమంలో మోటార్ స్విచ్ ఆన్ అయి కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో టీచర్స్ కాలనిలో మృతుడు రాజు (32)అద్దెకు కుటుంబ సభ్యులతో కలిసి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. అదే ఇంటిలో సంపులోనుంచి నీళ్లు తీసుకుంటుంటే పక్కనే ఉన్న సంపూ మోటార్ స్విచ్ తగిలి కరెంట్ షాక్ తగిలి సంపులో పడిపోయాడు. మృతుడు రాజు (32) మెదక్ జిల్లా టెక్మాల్ మండలంలోని మార్గవాణికుంట తండా గ్రామానికి చెందిన వాడు. మృతుడు రాజు (32) 6నెలలు క్రితం ఉపాధి కోసం చేవెళ్లకు వచ్చాడు. మృతుడు భార్య సునీత పిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని సిఐ లక్ష్మారెడ్డి తెలిపారు. మృతుడు రాజు కు ఇద్దరు కూతురులు, ఒక కుమారుడు ఉన్నారు



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలి



**చిన్నకోదూర్,మే27(ప్రజా జ్యోతి):** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయవల్ల గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని వంశీధర్ రావు అన్నారు. సోమ వారం శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రామునిపట్ల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ ధర్మానికి న్యాయానికి ప్రతి కాగా నిలిచాడు అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దయవల్ల ప్రజలందరూ చల్లగా ఉండాలని, పాడి పంటలుసమృద్ధిగా పండాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఆయనతెలిపారు. ఈకార్యక్రమం మాజీ సర్పంచ్ బొల్లం చంద్రం, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్యామల రాజు, గౌడ సంఘం అధ్యక్షులు రాచకొండ బాలయ్య ,గౌడ సంఘం సభ్యులు రామస్వామి, రమేష్ ,అనిల్ కుమార్ ,సతీష్ ,మల్లేశం , రవి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలో వైకుంఠ రథాన్ని

# ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ లక్ష్మి స్వరూప

## – ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**(ప్రజా జ్యోతి మే27/ తలకొండపల్లి) :** తలకొండపల్లి మండలకేంద్రంలోని నిరుపేదల అంతిమ సంస్కారాలు కూడా అత్యంత గౌరవంగా సాగాలనే ఉద్దేశంతో ఏ మండలం లేని ఎక్కడా లేని విధంగా వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశామని మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని వైకుంఠ రథాన్ని స్వర్గీయ పద్మ వెంకటయ్య జ్ఞాపకర్థం ఉచిత వైకుంఠ రథాన్ని తలకొండపల్లి గ్రామ పంచాయతీకి బహుకరించిన మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ లక్ష్మి స్వరూప శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ మాట్లాడుతూ రూ,4 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ప్రజల అవసర నిమిత్తం గ్రామపంచాయతీకి అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. పట్టణంలో దహన సంస్కారాల కోసం వైకుంఠ రథాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పేద ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. పట్టణంలోని ఎవరైనా మరణిస్తే వారిని వైకుంఠ రథం ద్వారా ఉచితంగా స్మశాన వాటికకు తీసుకపోవడానికి అందుకుగాను ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని,పూర్తిగా గ్రామపంచాయతీ ఖర్చులు భరిస్తుందని ఆయన తెలిపారు. వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని. ఈ వైకుంఠ రథాన్ని ప్రతి ఒక్కరూ పేద, ధనిక, తేడా లేకుండా సద్వినియోగం చేసుకోవాలని పెర్కొన్నారు. దీనికి రెండు మూడు రోజుల్లో ఇందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని ఎవరైనా మరణిస్తే వారిని వైకుంఠ రథం ద్వారా ఉచితంగా స్మశాన వాటికక తీసుకపోవడానికి గ్రామానికి ఏడో విధంగా సహకరిస్తానని తనవంతుగా మృతి చెందిన వ్యక్తిని ఫ్రిజ్లో నిల్వ ఉంచడానికి దాని ఖర్చు ఎంత అవుతుందో గ్రామానికి ఉచితంగా ఫ్రిజ్ గ్రామపంచాయతీకి అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ , ఎంపీడీవో శ్రీకాంత్,రఘు, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ,ఎంపిటిసి హేమరాజు,ఉప సర్పంచ్ పద్మ అనిల్,యాదయ్య , మల్లేష్,శేఖర్,మోహన్ రెడ్డి,ఈశ్వర్,విట్టల్, జంగయ్య,పాండు,వేంకటచారి ,కుమార్ గణేష్,నర్సింహ, యాదయ్య,రాములు గ్రామ-స్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక** కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన మేస్త్రి ఇండ్ల కిష్టయ్య ఇటీవల మరణించాడు. కొండపాక మండల కమిటీ భవన నిర్మాణ సంఘం తరపున సోమవారం ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. అలాగే మర్పడగ భవన నిర్మాణ కార్మిక గ్రామ అధ్యక్షుడు కొండూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు, 25 కేజీల బియ్యం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయపోల్ మే 26 ప్రజా జ్యోతి.** రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పాఠశాలలో ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసుకుని, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులందరినీ ఉన్నతమైన స్థాయిలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేసిన విద్య నేర్పిన గురువులను గుర్తు చేసుకుంటూ, గురువులు ప్రధానోపాధ్యాయులు మహబూబ్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, నాగేందర్, రాజయ్యలకు ఘనంగా తోటి విద్యార్థిని విద్యార్థులందరూ సన్మానించారు. అనంతరం చాలా సంవత్సరాల తర్వాత కలిసినందుకు ఆనందం వ్యక్త చేసుకోని తమ వ్యక్తిగత అనుభవాలు గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులందరూ నిర్వహించడం జరిగింది.

## బొల్లం భాగ్యలక్ష్మి చంద్రం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**చిన్నకోడూర్, మే 27 ( ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా బొల్లం భాగ్యలక్ష్మి ,చంద్రం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెన ఎల్లవేళలా ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మన్నారు. కావున అన్నదాన కార్యక్రమం భక్తులందరూ విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, కుటుంబ సభ్యులు ,భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగి యువకుడు మృతి




**పాపన్నపేట,మే 27 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు నీటమునిగి ఓయువకుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది చెక్ డ్యాంలో సోమవారం చోటుచేసుకుంది.పాపన్నపేట ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు..పెద్దశంకరంపేటకు చెందిన రజనీకుమార్ (19) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తల్లి నాగమణి,కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఏడుపాయలకు వచ్చారు.రాత్రి అక్కడే ఉన్నారు. సోమవారం ఉదయం సమయంలో రజనీకుమార్ ముఖం కడుక్కునేందుకు ఒక్కడే ఆలయ సమీపంలో ఉన్న చెక్ డ్యాం వద్దకు వెళ్ళాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు. ఊపిరి ఆడక మృతి చెందాడు.చాలా సమయం అయినా రాకపోయే సరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు.సాయంత్రం సమయంలో చెక్ డ్యాంలో గజ ఈతగాళ్లతో గాలించగా రజినీకుమార్ మృతదేహం లభ్యమైంది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

## నూతన చట్టాలపై అధికారులు, సిబ్బంది అవగాహన పెంచుకోవాలి

– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే, 27 ప్రజా జ్యోతి** నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు – 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. దానిలో భాగంగా జిల్లా పరిధిలోని అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి తెలుస్తుందన్నారు. నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని ఎస్పీ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బంది కి తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్ ల వారిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం లో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ కిరణ్ కుమార్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది ఎక్కడిది పంచాయతీ

**శంకరపట్నం, మే 27 (ప్రజా జ్యోతి)** ఇప్పటికే ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానిక సమరంపై కాంగ్రెస్‌లో కొత్త చర్చ మొదలయ్యింది. అందులో భాగంగా బిసిల లెక్క తేలిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరపాలని పలువురు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు తక్కువ సమయం ఉండడం అప్పటిలోగా బిసిల కులగణన పూర్తవుతుందా లేదా అన్న సందిగ్ధతలో కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతోంది.

**52 శాతానికి మించి రాష్ట్రంలో బిసి జనాభా**

బిసిల కులగనణ త్వరగా తేల్చే అంశం కాదు. 52 శాతానికి మించి రాష్ట్రంలో బిసి జనాభా ఉంది. దీంతో బిసిల లెక్క తెలడానికి ఎక్కువ సమయం బట్టే అవకాశాలు ఉన్నాయి. అలాగని పంచాయతీ ఎన్నికలు నిర్వహిద్దామంటే బిసిలు అంగీకరించే పరిస్థితి లేదు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ఒక బాధ నిర్వహించకపోతే మరో బాధ అన్నట్లు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మారింది. దీంతో పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి ముందు నుయ్యి వెనక కొయ్యి అన్నట్లు మారింది. అయితే ఈ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. గత ప్రభుత్వం మాదిరిగా బిసిల ఒత్తిళ్లకు తలొగ్గకుండా సకాలంలో కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందా లేక బిసి కులగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందా లేదా అన్నది త్వరలోనే తేలనుంది.

**నిధులు ఆగిపోతే అపకీర్తిని మూటకట్టుకోవాల్సి**

%గ్రామపంచాయతీ ఎన్నికలను ఆలస్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని రాష్ట్రప్రభుత్వం ఆందోళన చెందుతుంది. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పంచాయతీ ఎన్నికలను విధిగా నిర్వహించాలి. రాష్ట్రంలో పలు రాజకీయపరమైన కారణాలతో పంచాయతీ ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్ర నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు నిలిచిపోతాయి. అప్పుడు పంచాయ తీల అభివృద్ధి కుంటుపడుతుంది. దీనివల్ల ప్రభుత్వం అపకీర్తిని మూటకట్టుకోవాల్సి వస్తోంది. అయితే సకాలంలో ఎన్నికలు నిర్వహిద్దామంటే , బిసిల రిజర్వేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతోంది. ఎక్కువ కాలం ప్రత్యేక అధికారుల పాలన కాకుండాఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతీల పాలన కొనసాగుతోంది. అయితే ఎక్కువ కాలం ప్రత్యేక అధికారుల పాలనలో ఉంచకుండా సకాలంలో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ, రిజర్వేషన్ల అంశం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వంహామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా కుల గణన చేసేందుకు తెలంగాణఅసెంబ్లీ తీర్మానం చేసింది. కానీ, లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బిసి కులగణన ఇంకా ప్రారంభం కాలేదు. దీంతో బిసిల జనాభా లెక్క తేలేందుకు మరింత సమయం పడుతుందని తెలంగాణ ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో బిసిల రిజర్వేషన్‌లు 23 శాతానికి కుదింపు**

%కులగణన జరిగేంత వరకు పంచాయతీ ఎన్నికలను ఆపొద్దని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసింది. సుమారు మూడు నుంచి నాలుగు నెలల పాటు బిసి కులగణన జరిగితే అప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే గతంలో ఉన్న రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంభావిస్తున్నట్టుగా పేర్కొంటున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవి. అయితే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో బిసిల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి కుదిస్తూ గత ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించింది. దీన్ని సవాలు చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లోపు బిసి రిజర్వేషన్ల లెక్క తేల్చాలని సూచించింది.

**42 శాతానికి పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం హామీ**

దానికి అనుగుణంగా బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అదే సమయంలో బిసి కుల గణన పూర్తి చేసిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బిసి సంఘాలు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు సరైన ప్రాతినిథ్యం కల్పించలేదని అందుకే పాత పద్ధతుల్లోనే రిజర్వేషన్లు అమలు చేస్తే పంచాయతీ ఎన్నికల్లో కూడా బిసిలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. అందుకే ఐదేళ్లకు ఒకసారి వచ్చే పంచాయతీ ఎన్నికలను కొంతకాలం వాయిదా వేసి బిసి జనాభా లెక్కలు తేలిన తర్వాత జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు పంచాయతీలో బిసిలకు ఇవ్వాల్సిందేనని వారు పట్టుబడుతున్నారు.

# పరిశుభ్రతకు పాఠశాలల్లో పరేషాన్

– రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి



**ప్రజాజ్యోతి,కరీంనగర్:** తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలల్లో తరగతి గదులు పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు మరుగుదొడ్లు పరిశుభ్రం చేయడానికి స్కావెంజర్లు లేరు. కొద్దిమంది మాత్రమే అటెండర్లు ఉన్నారు. చాలా పాఠశాలల్లో అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న కొన్ని పోస్టులను అప్గ్రేడ్ చేసి కాంపెన్సేనేటరీ అపాయింట్మెంట్ కింద చనిపోయిన ఉద్యోగుల వారసులకు ఆ పోస్టులను జూనియర్ అసిస్టెంట్ గా నింపడం వల్ల ఆ సంబంధిత పాఠశాలలో అటెండర్ పోస్టులేకుండ పోయింది. గత ప్రభుత్వం పరిశుభ్రత గురించి గ్రామపంచాయతీలకు అప్పజెప్పడం. గ్రామపంచాయతీ సఫాయి వాళ్లకు గ్రామాల్లోనే పరిశుభ్రత చేయడానికి సమయం చాలక తూతూ మంత్రంగానే చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రత చేయక పోవటం వల్ల బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులందరూ సొంతంగా డబ్బులు ప్రోగు చేసుకొని ప్రైవేటుగా స్కావెంజర్న్ని నియమించుకునే దుస్థితి ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పాఠశాలల ఆరంభ సమయాన్ని కంటే ముందే ప్రతి పాఠశాలలో స్కావెంజర్న్ని నియమించి వలసిన అవసరం ఉన్నదని రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.